విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 31 ఆగస్టు 2025 8 పేజీలు

నూతన పీఏసీ-5 భవనాన్ని పరిశీలించిన టీటీడీ చైర్మన్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమలలో నూతనంగా నిర్మించిన యాత్రికుల వసతి సముదాయం-5 భవనాన్ని టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి శనివారం పరిశీలించారు.భవనంలోని హాళ్లు, కళ్యాణ కట్ట, మరుగుదొడ్లు, అన్న ప్రసాద వితరణ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అనంతరం చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు అద్భుతంగా ఈ సముదాయాన్ని నిర్మించారని అభినందించారు.2018లో

2 లో

కుప్పానికి రెండేళ్ల ముందే..

కృష్ణా పుష్కరాలు

- కృష్ణమ్మను కుప్పానికి తెచ్చాను.. మాట నిలబెట్టుకున్నాను
- నాటకాలు ఆడడం వైసీపీకి అలవాటు.. నీళ్లు తేవడం ఎన్డీఏకు అలవాటు
- రప్పా రప్పా రాజకీయాలంటే ఏంటో... పులివెందుల ప్రజలు వైసీపీకి చూపారు
- కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటా

"రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకున్నాం... అన్ని రంగాల్లోనూ సీమను అభివృద్ధి చేసేలా మా దగ్గర ప్రణాళికలున్నాయి. దీంట్లో భాగంగానే రాయలసీమకు హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కుప్పం చిట్ట చివరి భూములకు నీటిని అందించాం. రాయలసీమకు నీళ్లు వస్తే వైసీపీకి జీర్ణం కాదు. వైసీపీకి నాటకాలు ఆడడం అలవాటు... ఎన్డీఏకు నీళ్లు తేవడం అలవాటు." అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కృష్ణా జలాలు కుప్పం చివరి భూములకు చేరాయి. శ్రీశైలం నుంచి 738 కిలో మీటర్లు ప్రయాణించి కృష్ణమ్మ కుప్పానికి చేరుకుంది. దీంతో కుప్పం ప్రజల చిరకాల కోరిక నెరవేరింది.

వార్త మెయిన్ పేజీలో

జిల్లాలో బార్ లైసెన్సుల లాటరీ

▶ 26 బార్లకు కేటాయింపు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-28 సంవత్సరాల బార్ పాలసీ ప్రకారం తిరుపతి జిల్లాలో బార్ లైసెన్సుల కేటాయింపు కోసం శనివారం లాటరీ విధానాన్ని అమలు చేసింది. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో, మీడియా ప్రతినిధుల సమక్షంలో పూర్తిస్థాయి వీడియోగ్రఫీతో ఈ లాటరీ పారదర్శకంగా నిర్వహించారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు

2 లో

స్మార్ట్ రేషన్ కార్డులు చారిత్రాత్మక నిర్ణయం

వార్త 8లో

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

వార్త 3లో

నూతన పీఏసీ-5 భవనాన్ని పరిశీలించిన టీటీడీ ఛైర్మన్

(మొదటి పేజీ తరువాయి) గత టీడీపీ ప్రభుత్వ హయాంలో బోర్డు ఆమోదం తెలిపిన ఈ ప్రాజెక్టు ద్వారా తిరుమలలో యాత్రికుల వసతి సమస్యకు కొంత మేర ఉపశమనం కలుగుతుందని తెలిపారు.ప్రస్తుతం తిరుమలలో 45 వేలమందికి మాత్రమే వసతి సౌకర్యాలు ఉన్నాయని, కొత్తగా నిర్మించిన పీఏసీ-5లో 2,500 మంది యాత్రికులు సులభంగా వసతి పొందగలరని వివరించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రానున్న బ్రహ్మోత్సవాల సమయంలో ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా ఈ సముదాయాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అదనపు ఈవో శ్రీ సి. హెచ్. వెంకయ్య చౌదరి మాట్లాడుతూ యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నూతన పీఏసీ భవనంలో అనేక ఆధునిక మార్పులు చేశామని పేర్కొన్నారు. 2,500 మందికి వసతి సౌకర్యం కల్పించినప్పటికీ, అవసరమైతే మరో 1,000 మంది యాత్రికులను కూడా సర్దుబాటు చేసుకునే అవకాశం ఉందని వివరించారు.చంటి పిల్లల తల్లుల కోసం ప్రత్యేకంగా మిల్క్ ఫీడింగ్ గది ఏర్పాటు చేశామని చెప్పారు. ఒకేసారి 1,400 మంది అన్నప్రసాదాలు స్వీకరించే విధంగా విస్తృతమైన అన్నప్రసాదాల హాలును ఏర్పాటు చేశారు.ప్రథమ చికిత్స కేంద్రం, కళ్యాణకట్ట, అన్న ప్రసాద వితరణ కేంద్రం, తదితర అన్ని అవసరమైన సదుపాయాలను ఈ భవనంలో కల్పించామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ శ్రీ సత్య నారాయణ, ఈఈలు శ్రీ వేణు గోపాల్, శ్రీ శ్రీనివాస రావు, శ్రీ సుధాకర్, డిప్యూటీ ఈవోలు శ్రీ రాజేంద్ర, శ్రీ సోమన్నారాయణ, డీఈ శ్రీ చంద్రశేఖర్, వీజీవో శ్రీ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బార్ లైసెన్సుల లాటరీ

(మొదటి పేజీ తరువాయి) వెల్లడించిన వివరాల ప్రకారం, తిరుపతి జిల్లాలో 29 ఓపెన్ కేటగిరీ బార్లు, 3 రిజర్వ్ కేటగిరీ బార్ల (గీతకులాల కోసం) లైసెన్సులు కేటాయించ నున్నట్లు తెలిపారు. ఇందుకు గాను పాత లైసెన్స్ దారులు, కొత్త ఔత్సాహికులు కలిపి 210 దరఖాస్తులు అందాయి. వీటిలో 173 ఓపెన్ కేటగిరీకి, 36 గీతకుల కేటగిరీకి దరఖాస్తులు సమర్పించారు. ప్రతి అభ్యర్థి రూ.5 లక్షల దరఖాస్తు రుసుము (వాపసు లేనిది) రూ.10 వేలు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సి వచ్చింది. మొత్తం 32 బార్లలో 26 బార్లకు లాటరీ ద్వారా లైసెన్సులు కేటాయించబడ్డాయి. మిగిలిన 6 బార్లకు త్వరలో మళ్లీ నోటిఫికేషన్ జారీ చేస్తామని అధికారులు తెలిపారు. ఎంపికైన వారిలో తిరుపతి పట్టణానికి చెందిన ఎ. అమరనాథ్ రెడ్డి (రెండు బార్లు), రాజేశ్వరమ్మ సి.సి. మోహన్ రెడ్డి, రాతిరెడ్డి శ్రీకర్, పి.భాస్కర్ రెడ్డి, కొల్ల నేహ, కొమ్మినేని మంజుల, బి.కోమల, భారతి రాతిరెడ్డి, బడి వెంకటేష్, కె.సులోచన దేవి, దివ్య నగరాజ్, కె.కృష్ణమూర్తి, వి.శ్రీనివాసులు, టి.మురళీధర్ రెడ్డి, రమేష్, వై.ప్రసాద్ నాయుడు ఉన్నారు. జిల్లాలోని ఇతర పట్టణాల్లో శ్రీకాళహస్తి నుండి బి.కళ్యాణ్ చక్రవర్తి, పుట్టూరు నుండి రమ్య ఎ., చంద్రగిరి నుండి ఎస్. విజయ భాస్కర్ రెడ్డి, గూడూరు నుండి వర్దుడు రాధిక, నాయుడుపేట నుండి లక్కకుల నరసింహులు లాటరీలో ఎంపికయ్యారు. గీతకులాల రిజర్వేషన్ కేటగిరీలో తిరుపతి నుంచి రవుల కేదారనాథ్, శ్రీకాళహస్తి నుండి ఒక అభ్యర్థి, గూడూరు నుండి ఉప్పల తిరుపాలయ్య లైసెన్సులు పొందారు. లాటరీ ప్రక్రియ ద్వారా దరఖాస్తు రుసుములు, ప్రాసెసింగ్ ఫీజులు, రిటైల్ ఎక్సైజ్ టాక్స్ రూపంలో రూ.12.95 కోట్లు ప్రభుత్వ ఖజానాకు చేరినట్లు జిల్లా ప్రొహిబిషన్ %ఔ% ఎక్సైజ్ అధికారి కె.నాగ మల్లేశ్వర రెడ్డి తెలిపారు.

బంతి తోటలను సందర్శించిన శాస్త్రవేత్తలు..



విశాలాంధ్ర - వి. కోట: మండల పరిధిలోని కొంగాటం గ్రామంలో శనివారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చెందిన జిల్లా ఏరువాక కేంద్రం,(డాట్ సెంటర్) కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా. రామకృష్ణారావు రైతు సేవా కేంద్రం, వి. ఎ. ఎ , సుధాకర్ తో కలిసి బంతి తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా పూల పెంపకం దార్లతో ప్రిన్సిపల్ సైంటిస్ట్ కోఆర్డినేటర్ డా. ఎ రామకృష్ణారావు మాట్లాడుతూ బంతి తోటలో ఆశించే పురుగులు మరియు తెగుళ్లు నివారణ కోసం సమగ్ర సస్యరక్షణ పద్ధతుల గురించి వివరించారు.బంతి పంటలో రసం పీల్చే పురుగుల నివారణ కోసం పసుపు రంగు మరియు నీలిరంగు జిగురు అట్టలు ఎకరాకి 25 చొప్పున పెట్టుకోవాలని, కాండం మరియు కాయ తొలిచేపు రుగుల నివారణ కోసం ఎకరాకు పది చొప్పున లింగాకర్షణ బుట్టలు పెట్టుకోవాలని రైతులకు సూచించారు.రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవన ఎరువులు,, పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా జీవ సంబంధమైన మందులు పిచికారి చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అప్పోజి, డా. ఎ.ఆర్.కె. రావు కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ జిల్లా ఏరువాక కేంద్రం చిత్తూరు వారు పాల్గొన్నారు.

చెత్త నిర్వహణపై మైకుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించండి

- కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర -తిరుపతి : తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలు, నగరపాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు చెత్త తరలించే వాహనాల్లో మైకుల ద్వారా అవగాహన కల్పించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులకు సూచించారు. శనివారం నగరంలోని 30,31 వార్డుల్లో పరదాల వీధి, రామచంద్ర పుష్కరిణి, జ్యోతి థియేటర్ కూడలి, నెహ్రూ నగర్, కావమ్ గుడి వీధి, ఐ ఎస్ మహల్, ఉర్దూ స్కూల్ వీధి, బ్రహ్మంగారి గుడి తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కార్పొరేటర్ కల్పన, అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి వీధికి చెత్త సేకరణకు వెళ్ళే వాహనాల్లో మైకుల ద్వారా చెత్త వేరు చేసి ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు తెలిసేలా తెలియజేయాలని అన్నారు. డ్రైనేజీ కాలువల్లో పేరుకు పోయిన చెత్త ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. నైట్ షెల్టర్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డి.ఈ.లు మధు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన మణిశంకర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు: విధి నిర్వహణలో అంకిత భావం తో పనిచేసిన మున్సిపల్ మేనేజర్ మణిశంకర్ సేవలు అభినంద నీయమని కమిషనర్ ఎం.మంజునాథ్ గౌడ్ కొనియాడారు. శనివారం మణిశంకర్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయన్ను మున్సిపల్ అధికారులు. సిబ్బంది ఘనంగా సత్కరించి. వీడ్కోలు పలికారు. సమాచార హక్కుల వేదిక కార్యదర్శి కె. మురగారెడ్డి మాట్లాడుతూ మణిశంకర్ నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచారన్నారు. ఆయన చూపిన బాటలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది. నడవాలని సూచించారు. ఉద్యోగ విరమణ చేసినా ప్రజలకు ఆయన సేవలు నిరంతరం అందించాలని కోరాడు. కార్యక్రమంలో చిత్తూరు పబ్లిక్ అండ్ హెల్త్ ఈఈ చంద్రశేఖరరెడ్డి, రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్, ఎఈ కార్తికేయన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుప్పావై ఉపన్యాసాల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర -తిరుపతి : పవిత్రమైన ధనుర్మాసంలో 2025 డిసెంబరు 16 నుంచి 2026 జనవరి 14వ తేదీ వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ఉపన్యాసాలు చేసేందుకు సమర్థులైన శ్రీవైష్ణవ సిద్ధాంతం తెలిసిన పండితుల నుంచి దరఖాస్తులు, అంగీకార పత్రాలను టిటిడి ఆహ్వానిస్తోంది.టిటిడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతి ఏటా ధనుర్మాసంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ఉపన్యాసాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అర్హులైనవారు ఈ ఏడాది సెప్టెంబరు 1 నుండి 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు "ప్రత్యేకాధికారి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, శ్వేత భవనం, టిటిడి, తిరుపతి" అనే చిరునామాకు దరఖాస్తులు, అంగీకార పత్రాలు పంపాల్సి ఉంటుంది. అంగీకార పత్రాలు ఇచ్చే పండితుల పట్టికతోపాటు, షరతులు, దరఖాస్తులను www.tirumala.org వెబ్‌సైట్ నుంచి పొందొచ్చు.ఇతర వివరాలకు టిటిడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు కార్యాలయాన్ని సెల్ : 9676120226, 8978734947 నంబర్ల ద్వారా సంప్రదించగలరు.

స్మార్ట్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - వి. కోట: రాష్ట్ర కూటమి ప్రభుత్వం బియ్యం కార్డులను కొత్తగా స్మార్ట్ కార్డులు గా మార్చిన విషయం తెలిసిందే. కాగా శనివారం ఆ స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 48 రేషన్ షాపులు ఉండగా మండలానికి 19, 264 కొత్త కార్డులు వచ్చాయని వాటిని సెప్టెంబర్ నెల పదవ తేదీ లోపల లబ్ధిదారులకు అందజేయనున్నట్లు డి. టి శేఖర్ తెలిపారు. అయితే సెప్టెంబర్ నెల కు బియ్యం పాత కార్డుల ద్వారా నే అందజేస్తారని తెలిపారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు ప్రతి ఇంటికి చేరుతాయని తెలిపిన ఆయన కార్డు దారులకు అందజేసే సమయంలో ఈకెవైసి చేయడంతో పాటు క్యూ ఆర్ కోడ్ ద్వారా లబ్ధిదారులను గుర్తించి అందజేస్తామన్నారు. ఖాజీపేట గ్రామంలో నాయకులు, అధికారులు స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల డి. టి. శేఖర్, వీఆర్వో సయ్యద్ బాష, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఏ. ఎం. రంగనాథ్, వి. కోట సింగిల్ విండో ఛైర్మన్ నారాయణ స్వామి, ముదరందొడ్డి సింగిల్ విండో ఛైర్మెన్ హరినాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామచంద్ర నాయుడు, క్లస్టర్ ఇన్చార్జి రాంబాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ఆర్. ధీరజ్, నాయకులు సామిల్ సుబ్బన్న, మురళీ, రాము, షేక్ ఉమర్, రూహుల్లా, ముకుంద నాయుడు, పాల వెంకట్రామప్ప, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ వజ్ర భైరవ గణపతి హోమం

విశాలాంధ్ర-రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువు సమీపంలోని శ్రీ శక్తిపీఠంలో జరుగుతున్న శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ వజ్ర భైరవ గణపతి హోమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శక్తిపీఠం వ్యవస్థాపకులు, కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి, మాతాజీ శ్రీ రమ్యానంద భారతీ శ్రీ శక్తి గణపతికి విశేష ద్రవ్యములతో, పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 11,116 మోదకములతో హోమం చేపట్టారు. ఈ క్రమంలోనే శ్రీ మరకత శక్తి కాళీ దేవికి, శ్రీ మలయాళ హనుమంతునికి పంచామృత అభిషేకం జరిపారు.

జ్ఞానసిద్ధి వినాయకస్వామి సేవలో బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని గాంధీవీధిలో వెలసిన జ్ఞానసిద్ధి వినాయకస్వామిని శనివారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బృందమ్మ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అర్చకులు ఆమెను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ఆవరణంలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం నృత్యాలను తిలకించారు. చిన్నారులకు జ్ఞాపికలను అందజేశారు. బృందమ్మ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. వీటిని ప్రోత్సహిస్తున్న ఆలయ కమిటీ సభలను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరం రమేష్, ఆలయ కమిటీ సభ్యులు మధు, కిషోర్, కుప్పయ్య, వరదరాజులు, జయసారథి, మహేష్, వివేక్, ఎంపీ ఎంపీ శీను, రాకేష్, నవీన్, శరవణ, బాబునాయుడు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను ప్రతిష్ట ఆత్మకముగా స్మార్ట్ కార్డు రూపంలో రూపొందించి ప్రజలకు సులభ తరం చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్, సూచనల మేరకు రేషన్ షాపుల వద్ద రేషన్ లబ్ధిదారులకు టిడిపి నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్య క్షులు ఎం.రవి యాదవ్, కార్యదర్శి రాజేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షులు డి.జగన్నాథం, పిఏ సిఎస్ సీఈవో దుష్యంత్ రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ మానస, మహిళా పోలీసులు కే రమ్య, అమృత, రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోనే శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వారి ఆలయం వద్ద శనివారం మధ్యాహ్నం దాతలు కృష్ణ స్వామి రాజు, డి చక్రవర్తి, బెంగళూరుకి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిబ్బంది షరాబ్ సురేష్, టిటిడి సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో ప్రజల్లో సంతోషం

- గంధమనేని జయశంకర్

విశాలాంధ్ర - ఎస్ఆర్ పురం: మండలంలోని ఎస్ఆర్ పురం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సమయానికి రేషన్ సరఫరా కావడమే కాకుండా ఆధునిక సాంకేతికత ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త విధానం అందరికీ మేలు చేస్తుందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గిరి, టిడిపి కార్యదర్శి ఎత్తిరాజుల నాయుడు, బూత్ కన్వీనర్ నరసింహులు యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు నారాయణస్వామి నాయుడు, నోమేశ్వర్ రెడ్డి, విజయ నరసింహులు రెడ్డి, డీలర్ సుమతి, వీఆర్వో చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : హాస్పిటల్‌కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డయాలసిస్ వార్డులో ఏసీలు మొరాయి స్తున్నాయని తెలియజేశారని ఈ సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా కమిటీ సభ్యులు హాజరయ్యారు. హాస్పిటల్లోని పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో పలు తీర్మానాలు చేయడం జరిగిందని, కలె క్టర్ నిధులతో హాస్పిటల్ ప్రహరీ గోడ నిర్మించడం జరిగిందని తెలి పారు.అలాగే అదనపు టాయిలెట్ బ్లాక్ కు ప్రతిపాదనలు పంపి స్తున్నామని తెలిపారు. డయాలసిస్ యూనిట్‌లో పలు సమస్యలు తెలియజేశారని పేర్కొన్నారు .రాఘవేంద్ర మీనా కమిటీ సభ్యులు హాజరయ్యారు. హాస్పిటల్లోని పలు సమస్యలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ హాస్పిటల్ డెవల ప్మెంట్ కమిటీ సమావేశంలో పలు తీర్మానాలు చేయడం జరిగిందని కలెక్టర్ నిధులతో హాస్పిటల్ ప్రహరీ గోడ నిర్మించడం జరిగిందని అలాగే అదనపు టాయిలెట్ బ్లాక్‌కు ప్రతిపాదనలు పంపిస్తున్నామ నితెలిపారు. డయాలసిస్ యూనిట్‌లో పలు సమస్యలు తెలియజేశారని వీటిపై ఉన్నతాధికారులకు తెలియజేస్తా మని మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని వెల్లడించారు. వైద్యులు హాస్పిటల్ టైమింగ్‌లో అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలు అందించాలని కోరారు.అనంతరం సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ కొన్ని సమస్యలు తెలియజేశారని వాటిని ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. హాస్పిటల్‌కి వచ్చే రోగులపట్ల వైద్యులు సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో హాస్పిటల్స్ సూపర్డెంట్ షరీనా,కిరణ్ కుమార్,బిల్లు చెంచురామయ్య, భారతి ,డాక్టర్లు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

గణనాథుడికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఐ సి ఎస్ రోడ్డులో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పాల్గొని గణనాథుడికి పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం రాణి పేటలో ఏర్పాటుచేసిన గణనాథుడు విగ్రహం వద్ద ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు .కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు .

స్ఫూర్తి సభలో కోలా ఆనంద్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: సంచార జాతులు సదాచార వారసులు సంస్కృతికి వారధులు అనే భావనతో సంచార జాతుల వికాసం కోసం శనివారం విజయవాడలో బీజేపీ నిర్వహించిన 'స్ఫూర్తి సభకు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ హాజరయ్యారు. రాష్ట్రంలో ఉన్న అనేక సంచార జాతులు పాల్గొన్న ఈ సభలో వారి అభివృద్ధి కోసం తీసుకోవలసిన ప్రణాళికలపై, అదేవిధంగా మన సంస్కృతిలో భాగమైన వాళ్లను రక్షించడం కోసం తీసుకోవలసిన విధి విధానాలపై ఈ సభలో చర్చించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ జి, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి , ఎమ్మెల్సీ సోము వీర్రాజు,భారతీయ జనతా పార్టీ రాజ్యసభ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన శ్రీచైతన్య విద్యార్థులు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 28న తిరుపతిలో జరిగిన ఉమ్మడి చిత్తూరుజిల్లా అథ్లెటిక్స్ పోటీలలో ఈ విద్యార్థులు విజయం సాధించారు. షాట్‌పుట్ అండర్ 16 బాలుర విభాగంలో 9వ తరగతి చదువుతున్న జషిత్ హర్ష మొదటి స్థానం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అండర్ 11 బాలికల విభాగంలో 8వ తరగతి చదువుతున్న యశస్వి రెండవ స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించింది. 7వ తరగతి చదువుతున్న ధృవి ఇదే. విభాగంగా 3వ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారు. శనివారం వారిని ప్రిన్సిపాల్ రూపాదేవి అభినందించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ, కృషి కారణంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, కోఆర్డినేటర్ బాలాజీ, పీఈటీ మేఘన, ఇన్చార్జులు త్రివేణి, కల్పన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన ఆలయ మహాకుంభాభిషేకానికి

యువత అధ్యక్షులు కిషన్ చంద్ సాయం

విశాలాంధ్ర - ఎస్.ఆర్.పురం: మండలంలోని డీ.కే. మరిపల్లి గ్రామంలో ఇటీవల భక్తుల సమర్పణతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నూతనంగా నిర్మించబడింది. ఈ ఆలయ మహాకుంభాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, భక్తులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ ని గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ఆహ్వానించారు. గ్రామ అభివృద్ధికి, దేవాలయ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఆలయ మహాకుంభాభిషేకం జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ ఆయన కార్యనిర్వాహకులకు ?5116/- విరాళాన్ని అందజేశారు.గ్రామ ప్రజలు ఆయన సానుభూతిని, సేవాభావాన్ని అభినందించారు. దేవాలయ నిర్మాణంతో గ్రామంలో ఆధ్యాత్మిక

వాతావరణం నెలకొని, భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

గణనాథుని దర్శించుకున్న డీఎస్పి

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని జిఎం స్ట్రీట్ లో గత 15 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా ఎంతో వైభవంగా వినాయక చవితి వేడుకలను శ్రీ అభయ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. వినాయక చవితి మహోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శనివారం మధ్యాహ్నం వినాయక అసోసియేషన్, బీడీ బాలాజీ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. స్థానిక డిఎస్పి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి డీఎస్పీ కి ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల చెత్తే కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నారెడ్డి, భాస్కర్ యాదవ్, కొరియర్ రవి, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ సుమంత్, శ్రీ అభయ వినాయక అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్, జూలియన్ రాజు, వినోద్, దినేష్ పాల్గొన్నారు.

వినాయకుని లడ్డు వేలంపాట ద్వారా రూ.1.25 లక్షలు ఆదాయం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని పుదీపట్ల పంచాయతీ తిరునంపల్లి లో వినాయకుని ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు గురువారం రాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుని లడ్డు 10 కేజీలు ఎం తేజ్ ప్రకాష్ రెడ్డి వేలంలో ఒక లక్షా 25 వేల రూపాయలు అధికంగా పాడి లడ్డు దక్కించుకున్న తిరువనంపల్లి యూత్ అసోసియేషన్ ద్వారా ప్రతి ఏడాది వైభవంగా వినాయకుని ఉత్సవాలు జరుపుట గ్రామ పెద్దలు బెంగళూరు రాజారెడ్డి భరత్ రెడ్డి శ్రీనివాసరెడ్డి చెంగారెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకున్న మహిళ మృతి

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ఎల్లకుంట పంచాయతీ అదే గ్రామానికి చెందిన శుక్రవారం పెట్రోల్ పోసుకొని మహిళన తిరుపతి వైద్యశాలకు తరలించగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలోనే తోటి లీలావతి ఏ.నాగమణి శనివారం తిరుపతిలోని రుయా ఆసుపత్రిలో సుమారు 11:30 గంటలకు మరణించినట్లు సమాచారం అందింది, శనివారం ఆమె తండ్రి తోటి రామయ్య ఇచ్చిన ఫిర్యాదు పై చౌడేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆత్మహత్య కేసు నమోదు చేశారు.

స్మార్ట్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: మండలంలో శనివారం స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ క్రమంలో మండల కేంద్రంలోని కె.బి.రవిచంద్రబాబు చౌక దుకాణం నందు మండల తెలుగుదేశం అధ్యక్షులు కిషోర్ గౌడ్ ఎమ్మార్వో ఎంఎస్ ప్రసన్న కుమార్ చేతుల మీదుగా స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు అందించడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు కిషోర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశ కూటమి ప్రభుత్వం అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలుపరిచిందన్నారు. ఇందులో భాగంగా స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టిందన్నారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ ఇన్స్పెక్టర్ దాము, విఆర్ఓ భరణి, రాజేష్, వినయ్, నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పంటలకు ఎరువులు వాడే ముందు భూసార పరీక్షలు చేసుకోవాలి

ఖరీఫ్ పంట సాగు అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ ఏడి సుబ్రమణ్యం

విశాలాంధ్ర-సత్యవేడు: పంటలకు ఎరువులు వాడే ముందు రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు నిర్వహించుకునేల చూడాలని సత్యవేడు వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం కోరారు. శనివారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో తిరుపతి డిఆర్సి ఆధ్వర్యంలో ఖరీఫ్ పంట సాగు, ఏపీఏ ఐఎంఎస్ యాప్పై వ్యవసాయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పంట సాగులో ఎరువులను సరైన మోతాదులో ఉపయోగించాలన్నారు.తద్వారా నేల సారం పెరగడంతో పాటు ఖర్చులు తగ్గి పంట దిగుబడులు అధికమవుతుందన్నారు.పైగా పంటలకు అవసరమైన పోషకాలను సమతుల్యంగా అందించడం ద్వార పెరిగే అవకాశం ఉందన్నారు. పంట అవసరాలకు తగ్గట్టుగా నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి ప్రాథమిక పోషకాలతో పాటు సూక్ష్మపోషకాలను కూడా అందించాల్సి ఉందన్నారు. నేలసారం, పంట రకం, నేల రకం ఆధారంగా ఎరువుల మోతాదును నిర్ణయించాలన్నారు. ఎరువులను నేలలో కలిసేలా వేయడం, నీటిపారుదల వ్యవస్థకు అనుగుణంగా ఎరువులు ఇవ్వడం ముఖ్యమని తిరుపతి వ్యవసాయ శాఖ ఏవో గోల శ్రీనివాసులు పేర్కొన్నారు. సేంద్రియ ఎరువులను వాడటం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, రసాయనిక ఎరువుల అవసరాన్ని తగ్గించాలన్నారు. ఈ పద్ధతులను పాటించడం ద్వారా సమర్ధవంతమైన ఎరువుల యాజమాన్యం సాధించుకునే వీలుందన్నారు. అనంతరం వరి, వేరుశనగ పంట సాగులో ఎరువుల యాజమాన్య పద్ధతులు, ఏపీఏఐఎంఎస్ యాప్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఖరీఫ్ పంట సాగుకు సంబంధించి ఈక్రాప్ నమోదును సకాలంలో పూర్తి చేయాలని వ్యవసాయ సిబ్బందిని వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవోలు మురళి, గౌరీ, సంజీవరెడ్డి, చిట్టిబాబు, సత్యవేడు, వరదయ్యపాలెం, నాగలాపురం పిచ్చాటూరు మండలాల సచివాలయ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను నిర్వహించుకోవాలి

టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం ఆయన వినాయక కమిటీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. గణపతి మండపాలకు విద్యుత్ తీగలను ఎవరూ అనవసరంగా ముట్టుకోకుండా చూసుకోవాలన్నారు. కవర్ లేని హాలోజన్, లాంపులను వాడవదన్నారు. రాత్రి సమయంలో ముగ్గురు వాలంటీర్లు మండపంలో నిద్రించాలన్నారు. ఇక మండలపాల వద్ద పందులు, కుక్కలు రాకుండా స్టేజీ కింద ఖాళీ స్థలంలో చెక్కతో మూసి ఉంచాలన్నారు. ఇక మండపాల వద్ద అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే బాణాసంచ తదితర వస్తువులను ఉంచరాదని తెలిపారు. మండపాల వద్ద జరిగే కార్యక్రమాలు రోడ్డుపైకి రాకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి సమయంలో మండపాలను మూసే సమయంలో నూనె దీపం విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని చెప్పారు. వినాయక మండపాల వద్ద కొత్త వస్తువులు, బ్యాగులు, బ్రీఫ్‌కేసులు, బొమ్మల వస్తువలపై నిఘా ఉంచాలన్నారు. అందులో పేలుడు పదార్థాలు ఉండే అవకాశం ఉందని చెప్పారు. ప్రతిరోజు మండపాలను కమిటీ సభ్యులు సోదా చేసి ఏదైనా అనుమానిత వస్తువులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. భక్తులు తమ వెంట తెచ్చే లగేజీ, బ్యాగులను మండపాల వద్ద అనుమతించకూడదన్నారు. ఇక మండపాల వద్ద వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు. ఆదివారం నిర్వహించే నిమజ్జన వేడుకలను డీజే లు టపాసులు బాణా సంచాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుని శాంతిభద్రతల సీసీ కెమెరాల పరిరక్షణల నడుమ ప్రశాంత వాతావరణంలో పూర్తిచేయాలని సీఐ నాగార్జునరెడ్డి సూచించారు.

వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్‌గా గోపి



విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్‌గా మండలంలోని తల్వాయి పాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కిలారి గోపిని పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా తన నియామానికి కృషి చేసిన సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా. నెలవల విజయ్‌శ్రీకి, సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కు, మండలంలోని నాయకులకు కార్యకర్తలకు ఆయన హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

అదృశ్యమైన బాలిక అప్పగింత

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రెండో పట్టణంలోని నాయి బ్రాహ్మణ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలిక తప్పి పోవడంతో కుటుంబసభ్యులు గూడూరు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనితో గూడూరు రెండో పట్టణ సీఐ శ్రీనివాస్ అద్వర్యలో బృందాలుగా ఏర్పడి బాలిక ఆచూకీని గుర్తించి కుటుంబసభ్యులకు అప్పగించారు. బాలికకు ఆరోగ్యం బాగాలేదని, ఇంట్లో వాళ్ళు మందలించడంతో బాలిక ఇంట్లో నుంచి వెళ్లి పోయిందని తెలిపారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులు పోలీస్ లకు ధన్యవాదాలు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పెంచాలి

ఏఐటీయూసీనేతలు డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరుప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు జీ.వో. 549 ప్రకారం వేతనాలు పెంచాలని ఏఐటియుసి నేతలు డిమాండ్ చేశారు.శనివారం మధ్యాహ్నం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఏ.పీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశం మణికంఠ అధ్యక్షతన జరిగింది .సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి టి.కోదండయ్య లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీ.వో ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్నటువంటి ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం శోచనీయమన్నారు ప్రస్తుతం పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు రాకపోవడం చాలా బాధాకరమన్నారు కూటమి ప్రభుత్వం ఆలోచించి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు ఏఐటీయూసీ నగర కార్యదర్శి దాసరి చంద్ర మాట్లాడుతూ కార్మికులకు పెండింగ్లో ఉన్న అరియర్స్ మంజూరు చేసినందుకు అపోలో యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు ఆసుపత్రిలో పడకలకు సంబంధించిన అదనపు సిబ్బందిని నియమించి పని భారాన్ని తగ్గించాలన్నారు ఈ కార్యక్రమంలో సమావేశంలో నాయకులు వి.సి.గోపీనాథ్, కే.రమాదేవి, రాజారాం శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

అపోలో యూనివర్శిటీలో సైబర్ డిఫెన్స్ హ్యాకథాన్

మూడు రోజుల వర్క్‌షాప్ విజయవంతం

విశాలాంధ్ర-చిత్తూరు: ది అపోలో యూనివర్శిటీ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సైబర్ భద్రత, ఎథికల్ హ్యాకింగ్ హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది. ఈ వర్క్‌షాప్‌లో 100 మంది విద్యార్థులు, 25 జట్లుగా విడిపోయి ఆధునిక సైబర్ సవాళ్లను ఎదుర్కొని తమ ప్రతిభను చాటుకున్నారు. ముగింపు రోజు శనివారం హ్యాకథాన్ పోటీ నిర్వహించారు. ఇందులో గెలిచిన జట్లకు టెక్నాలజీస్ సంస్థ ద్వారా సెక్యూరిటీ రంగంలో ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సైబర్ సెక్యూరిటీ సమస్యలను పరిష్కరించడానికి హ్యాకథాన్ విద్యార్థులకు అవకాశం కల్పించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చాన్స్‌లర్ డా. హెచ్. వినోద్ భట్ హ్యాకథాన్ విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. యువతలో నైపుణ్యాలు, పరిశోధన, ఉద్యోగ అవకాశాల అవగాహన పెంచడంలో ఈ వర్క్‌షాప్ కీలకమని తెలిపారు. అపోలో యూనివర్శిటీ ఎల్లప్పుడూ సాంకేతిక రంగంలో అవకాశాలు, నైపుణ్యాలు, పరిశోధనా మార్గాలు అందించడంలో ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ జగదీషన్, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు డాక్టర్ మంజు, డాక్టర్ హిమబిందు, రీసోర్స్ పర్సన్, సీఐఆర్ టెక్నాలజీ సిఈవో సృజన్ అట్లూరి, విద్యార్థులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 107 మందికి ఉద్యోగాలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎస్‌వీసీసీ డిగ్రీ కళాశాల, తిరుపతిలో శనివారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, ప్రారంభించారు. ప్రభుత్వం నిరుద్యోగ యువత ఉపాధి కల్పనపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, ప్రతి మూడు నెలలకు ఒకసారి నియోజకవర్గ స్థాయిలో జాబ్ మేళాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. వేతనాలపై కాకుండా, అందిన అవకాశాలను వినియోగించుకోవాలని యువతకు ఆయన సూచించారు. జాబ్ మేళాకు 14 బహుళజాతి కంపెనీలు హాజరయ్యాయని, మొత్తం 172 మంది యువతీ యువకులు హాజరుకాగా, 107 మంది ఉద్యోగాలకు ఎంపిక కాగా, 12 మంది షార్ట్‌లిస్ట్ అయ్యారు. ఎంపికైన వారికి ట్రైనీ కలెక్టర్ మెప్మా పీడీ రవీంద్ర ఆఫర్ లెటర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, ఆర్.లోకనాథం, ఎస్‌వీసీసీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజా తదితరులు పాల్గొన్నారు.

ఆపోలో బి.ఫార్మసీ విద్యార్థుల పరిశ్రమ సందర్శన

విశాలాంధ్ర-చిత్తూరు: ఆపోలో యూనివర్సిటీ బి.ఫార్మసీ విద్యార్థులు తిరుపతిలోని టాక్సిన్ ఏఆర్ బయోలాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులకు ఔషధ పరిశ్రమలో తాజా టాక్సికాలజీ పరిశోధన, ప్రీ-క్లినికల్ పరీక్షలు, గుడ్ ల్యాబొరేటరీ ప్రాక్టీసెస్, పరిశ్రమ నిబంధనలపై ప్రాథమిక అవగాహన కల్పించారు. పరిశ్రమ నిపుణులు విద్యార్థులతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి, డ్రగ్ సేఫ్టీ, పరిశోధన నమూనాలు, పరిశ్రమలో ఉన్న ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ఈ సందర్శన వల్ల విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న సిద్ధాంతాలను పరిశ్రమ స్థాయిలో ఎలా ఉపయోగించుకోవచ్చో బాగా అర్థం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, బి.ఫార్మసీ అధ్యాపకులు సమన్వయం చేశారు. టాక్సిన్ డైరెక్టర్ డా. సయ్యద్ రహమతుల్లా, డా. సయ్యద్ నాసిర్ అహమ్మద్ పాల్గొని, విద్యార్థుల పరిశోధనా, ప్రొఫెషనల్ అభిరుచిని మరింత పెంపొందించేలా మార్గదర్శకం అందించారు.

విజేతలో క్లయింబర్స్, క్రీపర్స్‌డే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని విజేత పాఠశాలలో శనివారం క్లయింబర్స్ అండర్ క్రీపర్స్ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిక్కుడు, దొండ, తీగ జాతి చెట్లు, గుమ్మడి, సొర వంటి నేత మీద పాకే మొక్కలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రీపర్స్‌లా దుస్తులు ధరించి అలరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ రామ్ ఉమాసింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు భవన నిర్మాణ కార్మికుడు మృతి

- అండగా నిలబడ్డ ఏఐటీయుసి
- 5.50 లక్షలు నష్టపరిహారాన్ని యజమాని వద్ద నుండి తీసి ఇచ్చిన నాయకత్వం

విశాలాంధ్ర-తిరుపతి: రేణిగుంట మండలంలో విప్పమాని పట్టడ పంచాయతీలో ఓ భవనం వద్ద పనిచేస్తూ ప్రమాదవశాత్తు భవన నిర్మాణ కార్మికుడు చనిపోవడం చాలా బాధాకరమని ఏఐటీయుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి - కే రాధాకృష్ణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తిరవి సిపిఐ మండల కార్యదర్శి వై ఎస్ మనీలు సంఘటనా స్థలాన్ని పరిశీలించి భవన నిర్మాణ కార్మికుడికి న్యాయం జరగాలని వారు అన్నారు.పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ఉత్తర దినాస్ పూర్ జిల్లా బరువ బిలాస్ పూర్ తహరుద్దీన్ అబ్బాయి అన్సార్ రెహమాన్ (19) వెప్పమాని పట్టడా పంచాయతీలో ఓ భవనంలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో చనిపోవడం జరిగింది ఆ కుటుంబానికి అండగా ఏఐటీయుసి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలించి తిరుపతి రుయా ఆసుపత్రి మార్చురి వద్ద ఉన్న పార్థివ దేహాన్ని పరిశీలించి అక్కడున్న సహచరులతో చర్చించి యాజమాన్యంతో మాట్లాడి ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల నష్టపరిహారం దహన ఖర్చులకోసం 50 వేల రూపాయలు అలాగే పార్థివ దేహాన్ని పశ్చిమ బెంగాల్ కు తరలించడం కోసం అయ్యే పూర్తి ఖర్చులను వారే భరించాలి అని యూనియన్ నాయకత్వం భవన యజమానితో చర్చించి నిర్ణయించి ఆ కుటుంబానికి అండగా నిలబడింది. దీనికి పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చి పనిచేస్తున్న 25 మంది కార్మికులు చాలా సంతోషం వెలిబుచ్చడం జరిగింది. వారితో మాట్లాడుతూ మీరంతా భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని ఆ సంఘం మీకు రక్షణగా నిలబడుతుందని ఎలాంటి కష్టం వచ్చినా ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఏఐటీయూసీ మీకు రక్షణగా ఉంటుంది అని వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్తీక్ మల్లికార్జున్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు మహేంద్ర మురళి సెల్వ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి జన సురక్ష పై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలంలోని యార్లపూడి గ్రామంలో శనివారం పల్లం గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో రైతులు, మహిళలకు ప్రధానమంత్రి జన సురక్ష పథకం, ఈకేవైసీపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజరు శివానందరెడ్డి మాట్లాడుతూ రైతులు వారి పాసుబుక్కులకు సంబంధించిన ఈకేవైసీ తప్పక చేయించుకోవాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి సురక్ష యోజన బీమా పథకం చేసుకోవాలన్నారు. ఇది కుటుంబానికి రక్షణ కల్పిస్తుందని చెప్పారు. దీని వయో పరిమితి 18 నుంచి 70 ఏళ్ల వరకు ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రఘు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త వరి వంగడంపై రైతులుకు అవగాహన

విశాలాంధ్ర-దొరవారి సత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని లింగంపాడు గ్రామంలో శనివారం సూళ్లూరుపేట ఇంచార్జ్ ఏడిఏ కాంచన ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఏడిఏ కాంచన మాట్లాడుతూ ఖరీఫ్ పంటకు దిలీప్ అనే రైతు ఎన్ఎల్ఆర్ 36 48 నెంబర్ గల కొత్త వరి వంగడ విత్తనాలను సాగు చేశాడు. ఈ పంట దిగుబడి బాగా ఉందని ఎకరాకు 40 బస్తాలు తగ్గకుండా దిగుబడి వస్తుందని ఆమె తెలిపారు. ముందుగా పంటను వ్యవసాయ అధికారులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ రకం వంగడం 130 రోజుల నుండి 135 రోజుల్లో మధ్యలో పంట పూర్తవుతుందని రైతులకు సూచించారు. ముఖ్యంగా సన్న గింజ అదేవిధంగా వెన్నులోని గింజల సంఖ్య సుమారు 250 నుండి 300 అని తెగులు కూడా తట్టుకుని పంట బాగుందని తెలిపారు. అయితే ఈ వగడం రకాన్ని నెల్లూరులోని వ్యవసాయ పరిశోధన కేంద్రం నుండి మినీ కిట్టు ద్వారా తెచ్చుకుందామని రైతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జ్యోతిర్మయి రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

సిర్మా ఎస్జీఎస్ టెక్నాలజీ నుంచి పెట్టుబడుల ప్రతిపాదనకు ఏపీ ఎస్ఐపీబీ ఆమోదం

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతిలోని నాయుడుపేట ఇండస్ట్రియల్ పార్కులో దేశంలోనే అతిపెద్ద మల్టీ లేయర్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ (పీసీబీ), కాపర్ క్లాడ్ లామినేట్ (సీసీఎల్) తయారీ కేంద్రాన్ని నిర్మించేందుకు సిర్మా ఎస్జీఎస్ టెక్నాలజీ నుంచి పెట్టుబడుల ప్రతిపాదనకు ఏపీ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.

అంపశయ్యపై అత్యవసర వాహనాలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: అత్యవసర వాహనాలు 108 అంబులెన్స్‌లు మరమ్మతులకు గురై మూలనపడుతున్నాయి. ఈ క్రమంలో జిల్లాలో పలు మండలాల్లో వాహనాలకు భాగాలు దెబ్బతిని కదల్లేని పరిస్థితులు నెలకొన్నాయి. ఉదాహరణకు వెదురుకుప్పం మండలంలో 108 అంబులెన్స్ వాహనము మరమ్మతులకు గురై వాడుకలో లేదని స్థానికులు వాపోతున్నారు. ఇదే విషయమై జిల్లా 108 కో ఆర్డినేటర్ మోహన్ బాబు మాట్లాడుతూ వారం రోజుల్లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కు 7 నూతన108 వాహనాలు కేటాయించడం జరుగుతుందన్నారు.ఈ క్రమంలో అంబులెన్స్ వాహనాలు 3.5 లక్షల కిలో మీటర్లు తిరిగి పాడైపోయిన చోట కొత్తవాహనాలు కేటాయిస్తామని,కొత్త వాహనం కేటాయింపు జాబితాలో వెదురుకుప్పం కూడా ఉందని వివరించారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం: తహసిల్దార్ శ్రీదేవి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం ఉందని తహసిల్దార్ శ్రీదేవి పేర్కొన్నారు. మండలంలోని గాజులు పెళ్లూరు గ్రామంలోని సొసైటీ గిరిజన కాలనీలో శనివారం పౌర హక్కుల దినాన్ని నిర్వహించారు తహసిల్దార్ శ్రీదేవి గిరిజనులతో వారి స్థితిగతులు, జీవన విధానాన్ని పై అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు కుల వివక్షత చూపుతున్నారా అని అడిగారు. అనంతరం ఆమెతో వారు మాట్లాడుతూ గిరిజనుల స్మశాన స్థలం ఆక్రమణకు గురైందన్నారు, కాలనీలకు విద్యుత్ అందించే విట్రాన్స్ ఫార్మర్ కాలిపోయింది. పట్టించుకునే వారు లేరని వాపోయారు, నివాసముంటున్న గృహాలు గతంలో 30 సం, క్రితం నిర్మించినవి, అవి శిథిలావస్థకు చేరాయి పక్క గృహాలు నిర్మించే దిశగా చొరవచూపాలన్నారు, త్రాగునీటి, అన్నదాత సుఖీభవ నగదు గిరిజనులకు అందలేదని సమస్యలపై ఏకరవు పెట్టారు, అనంతరం ఆమె వారితో మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలుంటాయన్నారు. భంగం కలిగించినవారు ఎవరైనా సరే శిక్షార్హులవుతారన్నారు. కులవివక్ష, అంటరానితనం, వృద్ధులు, దళిత, వెనుకబడిన, సమాన ఉపాధి హామీ తదితర హక్కుల గురించి వివరించారు. కులమతాలకు అతీతంగా అందరు కలిసి ఉండాలని సూచించారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారికి రాజ్యాంగం హక్కులు కల్పించిందన్నారు. వీటిని అన్నివర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీ సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులతో నివేదికలందించి పరిష్కరిస్తానన్నారు. షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగల సభ్యులపై జరిగే దురాగాతాలను నివారించడానికి నేరాలు విచారణ కోసం ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మీకు ప్రత్యేకంగా చట్టాలు ఉన్నాయి వాటి పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విశ్వనాథ నాయుడు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు వి.భాస్కర్ యాదవ్, రెవెన్యూ సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ నాగార్జున రెడ్డి ,సచివాలయం సిబ్బంది, పోలీస్ బృందం అనిల్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లాకు వచ్చిన 5,80,120 స్మార్ట్ రైస్ కార్డులు రేషన్ కార్డు దారులకు దశలవారీగా పంపిణీ జరుగుతున్నాయని జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రకటనలు తెలిపారు. జిల్లా అధికారుల వివరాల ప్రకారం, మొదటి విడతలో ఆగస్టు 25 నుండి 31 వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కార్డులు అందజేస్తున్నారు. రెండవ విడతలో, సెప్టెంబర్ 1 నుండి 15 వరకు మిగిలిన స్మార్ట్ రైస్ కార్డులు సంబంధిత ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ల ద్వారా ఈ-పిఓఎస్ యంత్రాల సహాయంతో పంపిణీ చేయనున్నారని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారని అన్నారు. ఇప్పటి వరకు కార్డు పొందని వారు తప్పనిసరిగా తమకు కేటాయించిన ఫెయిర్ ప్రైస్ షాప్ వద్ద హాజరై కార్డు పొందాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అన్ని కార్డు హోల్డర్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

వినాయక చవితి పూజా కార్యక్రమాలు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్నటువంటి శ్రీ గణనాధుని ఆలయంలో శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్పను గుడి కార్యనిర్వాహక సభ్యులు పిచ్చి గుండ్ల నాగరాజు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రెడ్డప్ప ప్రసంగిస్తూ ఈ గుడిని అభివృద్ధి చేయడానికి తన శాయశక్తుల ప్రయత్నిస్తానని, గుడిని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహాయం చేయడానికి ముందుంటానని, ఎవరైనా పేద జంటలు పెళ్లి చేసుకునే క్రమంలో ఈ గుడిలో చేసుకోవడానికి అనుకూలంగా తీర్చిదిద్దాలని, పెళ్లి చేసుకునే వారికి ఆర్థిక సహాయం గా తమ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమానికి మండల జడ్పిటిసి కేశవులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, జై కుమార్, చంద్ర స్వామి, తీర్థం కేశవులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఐని కలిసిన దళిత నాయకులు

విశాలాంధ్ర-పలమనేరు: నూతనంగా పలమనేరు అర్బన్ ఇన్స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యత చేపట్టిన మురళి మోహన్ను మండలానికి చెందిన దళిత నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల పరిసర ప్రాంతంలో యువత కాలేజీలకు, పాఠశాలకు వెళ్లకుండా దురాలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేకమైన దృష్టి ఉంచి తల్లిదండ్రులు ఆశయాలను మీ ద్వారా న్యాయం జరిగేటట్లు చూడాలని కోరారు.ఆయనను కలిసిన వారిలో టిడిపి పార్టీ జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ బాలాజీ, మాల సంఘాల జేఏసీ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కె పి చంద్రకుమార్ టిడిపి నాయకులు అన్బు, మాల మహానాడు మండల కన్వీనర్ ఎం ఎస్ బి.సురేష్ కుమార్, కార్తీక్ అరవింద్ ఉన్నారు.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె, మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంక రించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

అమలుకాని సభా సంప్రదాయాలు..!

-అధికారుల పనితీరుపై సభ్యుల మండిపాటు.

-ప్రజా సమస్యల పై ప్రశ్నల వర్షం

-అధికారుల గైర్హాజరు పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం: ఎంపీపీ నాగరాణి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండల పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభా సంప్రదాయాలు అమలు చేయలేదని అధికారులపై సభ్యులు మండిపడ్డారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశం ఎంపిపి నాగరాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల అధికారులు సభా మర్యాదలు పాటించాలని అటు లేనియెడల కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. కొందరు అధికారులు సర్వసభ్యసమావేశం కు హాజరుకాలేదన్నారు. మరికొందరు హాజరై సభ ముగియకముందే వెళ్లిపోయారన్నారు. మూడు నెలలలో ప్రభుత్వ శాఖల పనితీరు, ఇతర వివరాలు ప్రగతి నివేదిక ఇవ్వాల్సివున్నా ఈ సమావేశంలో ఇవ్వలేదన్నారు. ఈ క్రమంలో వెదురుకుప్పం ఎంపిటిసి సభ్యులు రాధిక మాట్లాడుతూ పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేసే వైద్యులు సమయపాలన పాటించడం లేదన్నారు. అలాగే విద్యుత్ శాఖలో నెలల తరబడి ఖాళీగా ఉన్న ఏఈ, సబ్ ఇంజినీర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. వెదురుకుప్పం ను తిరుపతి జిల్లాలో కలువుతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ మాట నిలబెట్టుకోవాలని సూచించారు. నిత్యం భారీ వృక్షాలు నరికేసి తిరుపతి, తమిళనాడు కు తరలిస్తుంటే రెవెన్యూ, అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కాగా బొమ్మయ్యపల్లి ఎంపిటిసి సభ్యులు భాస్కర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు అధికారులు కనీస మర్యాద చూపడం లేదని వాపోయారు. వ్యవసాయ శాఖ కు సంబంధించిన ఏ సంక్షేమాలు ప్రజలకు తెలియజేయడం లేదని దేవరగుడి పల్లి సర్పంచ్ ఆశీర్వాదం ఏవో వనితను నిలదీశారు. అనంతరం కొమరగుంట ఎంపిటిసి సభ్యులు మునిచంద్రారెడ్డి మాట్లాడుతూ పంచాయతీల పరిధిలో క్వారీ అనుమతులు ఇచ్చేటప్పుడు స్థానిక ప్రజాప్రతి నిధులకు తెలియకుండా రెవెన్యూ అధికారులు అనుమతులు ఇవ్వడం తప్పుబట్టారు. అధికారులు ప్రజాప్రతినిధులకు సహకరించడం లేదని సభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పురుషోత్తమ్, తహసీల్దార్ బాబు, ఏవో నాగమణి, ఏపీఓ మీనాకుమారి, ఎపియం పరశురామి రెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైసర్ శకుంతల, ఎస్సై వెంకటసుబ్బయ్య, జెడ్పిటిసి సభ్యులు సుకుమార్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ శిబిరాలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా మ్యాజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, ఆధార్ కార్డు లేని గిరిజనులను గుర్తించి వారికి అవసరమైన పత్రాలు జారీ చేయించి ఆధార్ సౌకర్యం కల్పించుటకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ప్రకటనలో తెలియజేశారు. ఈ శిబిరాలు 2025 సెప్టెంబర్ 1 నుండి 2026 జనవరి 17 వరకు వివిధ మండలాలలో వరుసగా నిర్వహించబడతాయని శ్రీకాళహస్తిసెప్టెంబర్ 1 నుండి 6 వరకు, చిల్లకూరు 8 నుండి 13 వరకు, చిట్టమూరు 15 నుండి 20 వరకు, ఏర్పేడు22 నుండి 27 వరకు, తిరుపతి రూరల్ 29 నుండి అక్టోబర్ 4 వరకు, నాయుడుపేట అక్టోబర్ 6 నుండి 11 వరకు, బుచ్చినాయుడు కండ్రిగ13 నుండి 18 వరకు, పుత్తూరు 20 నుండి 25 వరకు, కె.వి.బి.పురం27 నుండి నవంబర్ 1 వరకు, తొట్టంబేడు3 నుండి 8 వరకు, బాలాయపల్లి10 నుండి 15 వరకు, చంద్రగిరి17 నుండి 22 వరకు, సూళ్లూరుపేట అర్బన్24 నుండి 29 వరకు, వడమాలపేట డిసెంబర్ 1 నుండి 6 వరకు, గూడూరు అర్బన్8 నుండి 13 వరకు, యర్రావారిపాలెం 22 నుండి 27 వరకు, పాకాల 29 నుండి జనవరి 3 వరకు, తిరుపతి అర్బన్ 5 నుండి 10 వరకు, సూళ్లూరుపేట అర్బన్12 నుండి 17 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధార్ కార్డులు లేని గిరిజనులు తప్పనిసరిగా ఈ శిబిరాలకు హాజరై తమ నమోదు పూర్తి చేసి, గిరిజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చేయాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మాజీ ఉప ముఖ్యమంత్రికి ఆహ్వానం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు: పుత్తూరులో వచ్చే నెల 3వ తేదీన నిర్వహించనున్న గ్రామ దేవత పిడికిలి గంగమ్మ జాతరలో పాల్గొనాలని జాతర కమిటీ సభ్యులు శనివారం మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామిని ఆహ్వానించారు. స్థానికంగా గల ఆయన నివాసానికి వెళ్లి కరపత్రాన్ని అందజేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన చాటింపు ఉంటుందని, వచ్చే నెల 1, 2 తేదీల్లో గెరిగ ఊరేగింపు, 3వ తేదీన జాతర ఉంటుందని తెలియజేశారు. జాతర పాల్గొని గంగమ్మ కృపకు పాత్రులు కావాలని కోరారు.

11 ఉన్నత పాఠశాలకు క్రీడా పరికరాలు వితరణ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలంలోని 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హైదరాబాద్ జీటా గ్లోబల్ నిర్వహణ వీ టు హెల్ప్ యు స్వచ్ఛంద సంస్థ క్రీడా పరికరాలను వితరణ చేశారు.శనివారం సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం పాండురంగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీటుహెల్ప్ యు స్వచ్ఛంద సంస్థ సభ్యులు బాలచంద్రారెడ్డి,రాకేష్ ఎంఈఓ రవితో కలిసి క్రీడా పరికరాలను ఆయా పాఠశాల పీఈటి మాస్టర్ లకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా వీటు హెల్ప్ యు స్వచ్ఛంద సంస్థ సభ్యులు బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ క్రీడారంగంలో విద్యార్థులు వారి సత్తాను చాటాలన్న ఉద్దేశంతో పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలను తమ స్వచ్ఛంద సంస్థ అందిస్తుందన్నారు. పాఠశాలలో క్రీడా పరికరాలు అందుబాటులో ఉండటం వల్ల విద్యార్థుల అభివృద్ధికి తగ్గట్టు వారు క్రీడా రంగాన్ని ఎంచుకొని అనుకున్న లక్ష్యాలను సాధించుకోవచ్చన్నారు. అంత మునుపు 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు దాదాపు 81 వేల రూపాయలు విలువ చేసే క్రీడా పరికరాలను అందించారు. ఇందులో ముఖ్యంగా వాలీబాల్, ఫుట్బాల్, త్రోబాల్, టెన్నికాయస్, క్యారం బోర్డు, స్టార్ బాల్ వంటి క్రీడా పరికరాలు ఉన్నట్టు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పిఈటి మాస్టర్ మురళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి మాస్టర్లు వెంకట కృష్ణయ్య, మనీ, భాస్కర్, షమీకుమార్, వెంకటేశు, ఢిల్లీ రాణి, రాజాది, నాగరాజు పలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మూల్యాంకన పుస్తకాలపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-పాకాల: మూల్యాంకన పుస్తకాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని తిరుపతి జిల్లా సమగ్ర శిక్షణ అధికారి సారధి పేర్కొన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓబులశెట్టివారి పల్లి ఉపాధ్యాయుల క్లస్టర్ రిసోర్స్ సెంటర్ ను తిరుపతి జిల్లా సమగ్ర శిక్షణాధికారి సారథి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వ వినూత్న ఆలోచనతో ఉపాధ్యాయులకు బోధన సులభతరం చేయడానికి 2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ కరదీపికలను మరియు విద్యార్థులకు ప్రతి సబ్జెక్టుకు పరీక్షల మూల్యాంకన పుస్తకాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు కరదీపిక పై సమగ్ర అవగాహన కలిగి ఉండి మూల్యాంకన పుస్తకాల పై విద్యార్థులకు అవగాహన కల్పించి, వాటిపై క్లస్టర్ రిసోర్స్ సెంటర్ లో సహచర ఉపాధ్యాయులతో చర్చించి తగు సూచనలు సలహాలు ఫీడ్ బ్యాక్ రూపంలో అధికారులకు తెలపాలన్నారు. వీటిని ఉపాధ్యాయుడు పని భారంగా భావించకుండా విద్యావిధానంలో శరవేగంగా మారుతున్న శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు తర్ఫీదు పొంది క్రొత్త విద్యా విధానా నికి నాంది పలికి, డిజిటల్ నైపుణ్యాలతో విద్యార్థులకు తరగతిగదిలో ఆహ్లాదకర బోధన అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ వనపర్తి వెంకట సిద్ధులు, కార్యదర్శి వెంకటాద్రి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం: తుడా చైర్మన్

విశాలాంధ్ర-చంద్రగిరి: మహిళల అభివృద్ధి కూటమి ప్రభుత్వాలు లక్ష్యమని కూడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి తెలిపారు. సాఫ్ట్వేర్ రంగంలో కూడా మహిళలు ముందుండాలని కోరుకునే నాయకుడు నారా లోకేష్ మాత్రమే అని ఆయన తెలిపారు. గతంలో కుటుంబాన్ని పోషణ మగవారే అయినా, ఇప్పుడు మహిళలు పుట్టింటిని మాత్రమే కాకుండా, మెట్టినింటిని కూడా సమానంగా చూసుకునే స్థాయికి ఎదిగారు అని ప్రశంసించారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులు చదువుకోవాలనే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు అని వివరించారు. మహిళలు ముందుకు వస్తే సమాజం మొత్తం అభివృద్ధి సాధిస్తుందని, స్త్రీ శక్తే సమాజ బలం అని ఆయన గుర్తు చేశారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళల ఆత్మవిశ్వాసం పెరిగి, కుటుంబ ఆర్థిక స్థితి బలపడుతుందని దివాకర్ రెడ్డి తెలిపారు. చంద్రగిరిలో జరిగిన ఈ సభలో పాల్గొన్న మహిళలు అధిక సంఖ్యలో హాజరై, అభివృద్ధి, సాధికారత పట్ల తమ మద్దతును వ్యక్తం చేశారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.లి స్త్రీ శక్తి విజయోత్సవంలో పులివర్తి సుధా రెడ్డి.చంద్రగిరి నియోజకవర్గం నలుమూలల నుండి విచ్చేసిన మహిళలకు శిరస్సు వంచి నమస్కారం తెలుపుతూ సుధా రెడ్డి ప్రసంగించారు. సూపర్ శక్తి పథకాల వల్ల లాభపడిన మహిళల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకి తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎంతో మంది మహిళలను చిన్నచూపు చూసిన కాలంలోనూ, చంద్రబాబు మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన పథకాలు, డ్వాక్రా సంఘాలు, సాఫ్ట్వేర్ రంగంలో అవకాశాలు, స్త్రీ శక్తి పథకాలు ఇవన్నీ ఈరోజు మహిళలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చాయి. నేటి సమాజంలో నూటికి 90 శాతం కుటుంబాలు మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. భర్త సంపాదించినప్పటికీ, కుటుంబాన్ని నడిపేది మహిళే అని అన్నారు. వెలుగు సంఘాల ఏర్పాటుతో లక్షల మంది మహిళలు ఉద్యోగాలు పొందారు. లోన్లు తీసుకొని పిల్లల చదువుల కోసం, కుటుంబ అవసరాల కోసం వినియోగించుకోవడం సాధ్యమైంది. దీనికి కారణం చంద్రబాబు అన్నారు. నారా కుటుంబం ఎల్లప్పుడూ చంద్రగిరి అభివృద్ధికి సహకరిస్తోంది. ప్రజల సహకారంతో చంద్రగిరిని ప్రగతి పథం వైపు తీసుకువెళ్లాం. ప్రజలు మాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించారు. మీ నమ్మకానికి మేము కట్టుబడి ఉంటామని ఇప్పటికే నిరూపించామన్నారు. మన పిల్లల భవిష్యత్తు కోసం ఐటి కంపెనీలను రాష్ట్రానికి తెచ్చి, మన పిల్లలు మన రాష్ట్రంలోనే ఉద్యోగాలు పొందేలా చేస్తాం. ఇకపై విదేశాలకు వెళ్లి ఉద్యోగాల కోసం భయపడాల్సిన అవసరం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం ఎంతో ఊరటనిచ్చింది. ముందు చిన్న ప్రయాణాలకైనా పెట్రోల్ ఖర్చులతో ఇబ్బంది పడ్డాము, ఇప్పుడు ధైర్యంగా ప్రభుత్వ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయగలుగుతున్నాం. చంద్రగిరి నియోజకవర్గంలో పదివేల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన మాటలో భాగంగా ఇప్పటికే జాబ్ మేళా ద్వారా వెయ్యి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది.ఎన్నికల సమయంలో నాపై జరిగిన దాడి కారణంగా నాకు కాలు ఫ్రాక్చర్ అయింది. నిలబడలేక ఇబ్బందిపడ్డా, మరో రెండు నెలల్లో పూర్తిగా కోలుకొని మీ ముందుకు వస్తాను. ఈ సభకు విచ్చేసిన ప్రతి ఒక్క మహిళకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

చిన్నరాజుకుప్పం వినాయకుడిని దర్శించుకున్న టిడిపి నేత విజయ్ బాబు

విశాలాంధ్ర-పుత్తూరు: గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న వేళ, స్థానికుల ఆహ్వానం మేరకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు చిన్నరాజుకుప్పం గ్రామంలో కొలువైన శ్రీ వినాయక స్వామి దర్శనానికి విచ్చేశారు. గణనాథుని ఆశీర్వాదం పొందిన అనంతరం, స్థానిక దళితవాడలో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో నాయకులు ధనపాల్, జనార్ధన్, పోతుగుంట రమేష్, మణికంఠ, రూపేష్ తదితరులు పాల్గొని ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర-పూతలపట్టు: శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా శనివారం విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గ అమ్మవారి దేవస్థానం నుండి స్వామివారికి సాంప్రదాయంగా పట్టు వస్త్రాలను సమర్పించిన విజయవాడ దేవస్థానం ఈ.వో శీనానాయక్, ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ అందజేశారు. ఏఈవోలు ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, ధనంజయ, ధనపాల్, సూపరిటెండెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిట్టిబాబు పాల్గొన్నారు.

నిత్య అన్నదానానికి భారీ విరాళం

విశాలాంధ్ర-పూతలపట్టు: శ్రీ స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానానికి భారీ విరాళం - 25 లక్షల రూపాయలు, దాత -గుమ్మడి అన్వేష్, వారి కుటుంబ సభ్యులు, విజయవాడ వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెంట్ వాసు, సిఫిట నాగేశ్వరరావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ ప్రసాద్ చారిటీస్ ఫౌండేషన్ సహకారంతో గురుకుల భవన నిర్మాణం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం కమ్మనపల్లి వద్దగల ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (ఏపీఆర్ఇఐఎస్) బాలికల వసతి గృహ భవన నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలను శ్రీ లక్ష్మీ ప్రసాద్ చారిటీస్ ఫౌండేషన్ నిర్వాహకులు వంశీధర్, సత్య విరాళంగా ఇవ్వడం జరిగినది. ఈ వసతి గృహ నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగినది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు శాసన సభ్యులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నదన్నారు, తెలుగుదేశ ప్రభుత్వం నూతన సంస్కరణలతో సమర్థవంతమైన విద్యా విధానం అమలు చేస్తున్నదని, పలమనేరు ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చడానికి అన్ని అనుకూలతలు ఉన్నాయని, యువగలం పాదయాత్ర సందర్భంలో ఈ విషయమై ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో చర్చించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ హితానికి కృషి చేయాలని, పాఠశాలలో వసతి గృహ నిర్మాణానికి ముందుకొచ్చిన ట్రస్ట్ నిర్వాహకులను ఆయన అభినందించారు.అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థుల సౌకర్యార్థం వేయించిన బోరు మోటార్ను ఆయన స్విచ్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ఈఐ సొసైటీ సెక్రెటరీ మస్తానయ్య పాఠశాల ప్రిన్సిపాల్ సుమిత్ర మండల తెలుగుదేశం అధ్యక్షులు కిషోర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి సింగల్ విండో అధ్యక్షులు నాగరాజ్ తదితర నాయకులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి బంగారు నెమలి వాహన సేవ

విశాలాంధ్ర-పూతలపట్టు: శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మూడవ రోజున రాత్రి బంగారు నెమలి వాహన సేవ సందర్భంగా శ్రీ స్వామి వారిని కాణిపాకం పురవీధుల్లో వైభవంగా సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక, దేవస్థానం ఈ.వో శ్రీ పెంచల కిషోర్, ఏఎస్పీ రాజశేఖర్ రాజు, నెమలి వాహనం ఉభయదారులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నమూనాతో

ప్రత్యేక ఆకర్షణగా నేతాజీ వీధి గణనాథుడు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: వినాయక చవితి ఉత్సవాలు ఎక్కడ చూసినా ఘనంగా సాగుతున్నా, తిరుచానూరు నేతాజీ వీధిలో మాత్రం ప్రతి ఏడాది వినాయక మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ప్రతిసారీ కొత్త ఆలోచనతో గణనాథుడిని భక్తుల ముందుకు తీసుకువచ్చే నిర్వాహకులు గత ఏడాది అయోధ్య బాలరాముని నమూనాతో గణనాథుని ఏర్పాటుచేసి ప్రజల, భక్తుల మన్ననలను పొందారు. ఈసారి మరింత విశిష్టమైన ఆలోచనను ఆచరణలో పెట్టారు. అయ్యప్ప స్వామి ఆలయ నమూనాతో సుందరంగా రూపుదిద్దుకున్న గణనాథుడు భక్తులకు, మరీ ముఖ్యంగా మహిళలకు ఆధ్యాత్మికానందాన్ని పంచుతూ, కొత్త అనుభూతిని కలిగిస్తున్నారు. గణనాథుడు అయ్యప్ప స్వామి రూపంలో శోభాయమానంగా కూర్చొని దర్శనమిస్తున్న దృశ్యం భక్తుల హృదయాలను హరిస్తుంది. నేతాజీ వీధి వినాయక మండప నిర్వాహకులు కాళహస్తి వాసు, దక్షిణాది కిరణ్ లు మాట్లాడుతూ... ఈ ఆలయ ముఖ్య కారణం ఏమిటంటే అయ్యప్ప స్వామి ఆలయంలో కొంతమంది మహిళలకు ప్రవేశ ఉండదని నేతాజీ వీధిలో గణపతి అయ్యప్ప స్వామి ఆలయంలో మహిళలందరికీ ప్రవేశం కల్పించడం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి ఏడాది వినాయకుడిని కొత్త రూపంలో భక్తులకు చూపాలన్న ఆలోచనతో, చాలా సంవత్సరాలుగా కొత్త కొత్త ఆలోచనతో గణనాథుని కొలువ తీర్చామని, గత ఏడాది అయోధ్య బాలరామ మందిరం సెట్టింగ్ లో అయోధ్య బాలరాముని అవతారంలో గణపయ్యను కొలువు తీర్చామని, దాంతో భక్తుల నుంచి అపూర్వస్పందన లభించిందని, ప్రతి ఏడాది భక్తుల ఉత్సాహం మాకు స్ఫూర్తి నిస్తుందని, ఈసారి అయ్యప్ప ఆలయ నమూనా గణనాథుని కొలువు తీర్చామని, విభిన్నమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలిగించటంతో భక్తులు ఎంతో ఆనందంగా స్పందిస్తున్నారని తెలిపారు. వినాయక మండపాన్ని దర్శించుకోవడానికి తిరుపతి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో కుటుంబ సమేతంగా వచ్చి అయ్యప్ప గణనాథుని దర్శించుకుంటున్నారని, కొంతమంది మహిళలకు అయ్యప్ప ఆలయ ప్రవేశం లేకపోవడంతో ఇక్కడే అయ్యప్ప స్వామి ఆలయాన్ని దర్శించుకున్న అనుభూతిని పొందుతున్నారని, చిన్నా పెద్దా అందరూ గణనాథుని శోభను ఆస్వాదిస్తూ, భక్తి భావంతో క్షణాలను గడుపుతున్నారని అన్నారు. నేతాజీ వీధి గణనాథుడు అయ్యప్ప ఆలయ శోభలో దర్శనమివ్వడం ఈ వినాయక చవితికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కే.నాగరాజు, టీ.ముని, శ్రీధర్, బాలాజీ, సి.మురళి, కిరణ్, ఆనంద్, మునికుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్స్‌లో వినాయక చవితి క్రికెట్ మ్యాచ్

- కప్ చేజిక్కించుకున్న పోలీస్ స్టేషన్ టీమ్
- మ్యాన్ ఆఫ్ ది సీరీస్‌గా కానిస్టేబుల్ రాఘవ
- ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించిన టాస్క్ ఫోర్స్ ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ ఏఎస్టీఎఫ్) మైదానంలో శనివారం క్రికెట్ మ్యాచ్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఈ పోటీలలో పోలీస్ స్టేషన్ టీమ్, ఆపరేషన్ టీమ్, హెడ్ క్వార్టర్స్ టీమ్‌లు పాల్గొన్నాయి. ఫైనల్స్‌కు హెడ్ క్వార్టర్స్ టీమ్, పోలీస్ స్టేషన్ టీమ్‌లు చేరుకు న్నాయి. 10 ఓవర్లకు గాను పోలీసు స్టేషన్ టీమ్ 93 పరుగులు చేయగా, హెడ్ క్వార్టర్స్ టీమ్ 90 పరుగులు తీసి వెనుకబ డింది. మ్యాచ్ లో గెలుపొందిన పోలీసు స్టేషన్ టీమ్ కు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ట్రోఫీని బహూకరించారు. ఇందులో మ్యాన్ ఆఫ్ ది సీరీస్‌గా ఎంపికైన కానిస్టేబుల్ రాఘవకు షీల్డ్ అందజేసారు. ఇందులో భాగంగా ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్స్‌లో బిజీగా ఉండే సిబ్బందికి ఆటవిడుపుగా ఈ క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిబ్బంది అందరూ ప్రతిభ కనపరిచారని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వి. శ్రీనివాస రెడ్డి, ఎండీ షరీఫ్, ఏసీఎఫ్ జె. శ్రీనివాస్, ఆర్ఐ సాయి గిరిధర్, ఎస్ఐ రఫీ, ఆర్ ఎస్ఐలు లింగా ధర్, విష్ణు వర్ధన్, వినోద్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

డిఎల్‌డివో కార్యాలయ పనులను పరిశీలించిన జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర- గూడూరు: పట్టణంలోని డి.ఎల్.డి.వో కార్యాలయ ఏర్పాటు పనులను జిల్లా ప్రజా పరిషత్ జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆనం అరుణమ్మ తనిఖీ చేశారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ఆక్టోబరు నెలలో రాష్ట్రంలోని అన్ని డి.ఎల్.డి.వో కార్యాలయములు ప్రారంభోత్సవాలు చేపట్టి కార్యాలయములు అందుబాటులోకి తీసుకొ నిరావలని సూచించారు., శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని 5డివిజన్‌లలో డి.ఎల్.డి.ఓ కార్యాలయముల ఏర్పాటు చేయుటకు ఒక్కొక డివిజన్ కార్యాలయము ఏర్పాటు కు, మరమ్మత్తులకు సుమారు ఆరు లక్షలు, కార్యాలయపు ఫర్నిచర్ కొరకు రెండు లక్షలు, కంప్యూటర్లు ఇతర పరిక రముల కొరకు రూ. 2.00లక్షలు, ఒక్కొక డివిజన్ కార్యాలయమునకు సుమా రుగా పది లక్షల వంతున జిల్లా ప్రజా పరిషత్ నిధుల నుండి మంజూరు చేయడమైనదని తెలియజేశారు. అందులో భాగంగా, గూడూరు డి.ఎల్. డి.వో కార్యాలయము పనులను తనిఖీ చేసి, మంజూరు చేసిన పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారు లకు సూచించడమైనది. అదే విధంగా, సెప్టెంబరు, 15వ తేది లోపు పనిని పూర్తి చేసి ప్రారంభోత్సమునకు సిద్ధంగా ఉంచాలని సూచించడమైనది. ఈ కార్యక్రమంలో గూడూరు జెడ్.పి.టి.సి. సభ్యులు, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, జె.మోహన్ రావు గూడూరు డి.ఎల్.డి.వో.ఇ. వాణి ,గూడూరు మండల పరిషత్ అభి వృద్ధిఅధికారి మధుసూదన్ రావు, తదిత రులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు చారిత్రాత్మక నిర్ణయం

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర - చిత్తూరు : స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శనివారం చిత్తూరు నగరపాలక పరిధిలో ఇరువారం, జానకారపల్లి చౌక దుకాణాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను మేయర్ ఎస్ అముదతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి లేని పాలన అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గత వైకాపా ప్రభుత్వంలో రేషన్ పంపిణీలో కౌంటర్ అనేక అక్రమాలు జరిగాయని, కూటమి ప్రభుత్వంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నిత్యవసర సరుకులు అందించి అందేలా ఈ స్మార్ట్ కార్డులు ఉపయోగపడతాయన్నారు. స్మార్ట్ కార్డుల పంపిణీపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. పలువురు మహిళలకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేసి నిత్యవసర సరుకులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అశోక్, తహసిల్దార్ కులశేఖర్, వెంకటేష్ యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చంద్రగిరి చరిత్రలో ఓ మైలురాయి స్త్రీ శక్తి విజయోత్సవ సభ

- వేలసంఖ్యలో హాజరైన మహిళలు

విశాలాంధ్ర - చంద్రగిరి: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకంలో భాగంగా శాసనసభ్యులు పులివర్తి నాని శనివారం నిర్వహించిన స్త్రీశక్తి విజయోత్సవ సభ చంద్రగిరి చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచింది. కనీ వినీ ఎరగని రీతిలో వేల సంఖ్యలో మహిళలు హాజరై జౌరా అనిపించారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు చంద్రగిరి మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఈ స్త్రీ శక్తి విజయోత్సవ సభను విజయవంతంగా నిర్వహించారు. బైపాస్ రహదారి నుండి మార్కెట్ యార్డ్ వరకు మహిళలు ఆనందంతో బారులు తీరి ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి ఈ ర్యాలీలో పాల్గొని మహిళలకు ఆదర్శంగా నిలిచారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు బూటకపు హామీలేనని అవి నెరవేరటం సాధ్యం కాదని ప్రతిపక్షాలు విమర్శిస్తూ ప్రజలను మభ్యపెడుతున్న వేళ ప్రతి ఒక్క పథకాన్ని ప్రవేశపెట్టి అమలపరుస్తుండటంతో ప్రతిపక్షాలు నోరు వెళ్ళగక్కటం తమ వంతైందని నాని తెలిపారు. చంద్రగిరి మార్కెట్ యార్డు సభా ప్రాంగణంలో స్త్రీ శక్తి విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. సభా స్థలానికి వచ్చిన మహిళలకు అభివాదం చేస్తూ, ఆప్యాయంగా పలకరిస్తూ నాని ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44వేల ఓట్ల మెజారిటీ అందించిన మీ అందరికీ నా పాదాభివందనం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్త్రీ శక్తి పథకం కూటమి ప్రభుత్వానికి భారం కాదని అది మా బాధ్యత అన్నారు. రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల ముందు మీకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చామన్నారు. రాష్ట్రంలో రాక్షసుడు జగన్మోహన్ రెడ్డి అయితే చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి మరో రాక్షస పాలన కొనసాగించాడని రాక్షస పాలకుడి నుండి చంద్రగిరి ని కాపాడిన వారిలో ముఖ్యులు సుధారెడ్డిని శివంగి అనవచ్చని సభా ప్రాంగణానికి వచ్చిన ముఖ్యులు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మహిళకు నేను తోడుగా ఉంటా. నియోజకవర్గ ప్రజలందరూ వైసిపి నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మకండి. నియోజకవర్గాన్ని చిన్నాభిన్నం జరుగుతుందని పుకార్లను నమ్మకండి. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరిని అన్యాయాలకు, అక్రమాలకు అడ్డాగా తయారు చేశారు. గంజాయితో యువతను సర్వనాశనం చేశారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే వాటన్నింటికీ చెక్ పెట్టారు. చంద్రగిరి అభివృద్ధి పై సృష్టి సారించారు. ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయల అభివృద్ధిని చంద్రగిరిలో చేసి చూపించాం. ఎన్నికలకు ముందు మీకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం. నేను ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటికీ మీ ఇంట్లో ఓ కుటుంబ సభ్యుడిగానే మెలుగుతా అన్నారు. ఒకటిన్నర సంవత్సర కాలంలో మీ అందరికీ అందుబాటులో ఉండి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్న ఆదర అభిమానాలు అన్ని మా కుటుంబంపై ఉన్నాయి. అందుకు ఈ సభకు వచ్చిన మహిళా లోకమే నిదర్శనం . చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహాయ సహకారంతో నియోజ కవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘనవిజయం చేసిన వ్యక్తి ఒక్కరికి నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణమ్మ జలాలకు మంగళ హారతులు

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని రాజుపేట, కిలాకపోడు గ్రామాల హంద్రీ-నీవా కృష్ణమ్మ జలాలకు శనివారం మంగళ హారతుల తో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి తదితరులు మాట్లాడుతూ అపర భగీరధుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం ప్రజల కళను సాకారం చేశారని ఎన్నో ఏళ్లుగా సాగు, త్రాగునీటికి ఎదురు చూస్తున్న వేళ ప్రభుత్వం శ్రీశైలం నుంచి జలాలు తీసుకురావడం గొప్ప విషయం అన్నారు సుమారు 730 కిలోమీటర్ల మేర కుప్పం పరమ సముద్రానికి కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి కుప్పం ప్రాంతానికి హంద్రీనీవా జలాలను తరలించడంతో రైతుల్లో ఆనందం నింపారరని మండల పరిధిలోని ప్రజలు, రైతులు నాయకులు వందలాదిగా తరలివచ్చి కృష్ణమ్మ జలాలతో పునీతులయ్యారని తెలిపారు అదేవిధంగా నియోజవర్గంలో పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చంద్రబాబు నాయుడు అహర్నిశల కృషి చేస్తున్నారన్నారని పేర్కొన్నారు కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి ఎంపీపీ సులోచన గుర్రప్ప, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడు, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, మాజీ సర్పంచులు సీతాపతి, మహ్మద్ రఫీ, రామకృష్ణప్ప, నందా రెడ్డి, ఐటీడీపీ మండల అధ్యక్షుడు సురేష్, శంకరప్ప, సుబ్రి, బాలు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో అలరించిన వీణావాదన

విశాలాంధ్ర-సత్యవేడు: శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పూజా కార్యక్రమాల అనంతరం భక్తిరసభరిత వీణా వాద్య కచేరి భక్తులను ఎంతగానో అలరించింది. ఆహ్లాదకరమైన ప్రకృతి ఒడిలో యువ కళాకారిణి వాకచర్ల సుష్మా తమ వీణా వాదనతో ఆలయ వాతావరణాన్ని ఆధ్యాత్మికానందంతో నింపింది. త్యాగరాజ కీర్తన “శ్రీ గణనాథం భజామ్యహం” (కనకాంగి రాగం) తో కచేరీ ప్రారంభించిన ఆమె, తరువాత అన్నమాచార్య కీర్తనలు “శ్రీమన్నారాయణ శ్రీమన్నారాయణ” (భౌలి రాగం), “ముద్దుగారే యశోద” (కురుంజి రాగం), “జగడపు చనవుల” (హిందోళ వసంతం), “అదివో అల్లదివో” (మధ్యమావతి) లను మధురంగా, రాగతాళాల సమన్వయంతో వీణవాదన చేసి శ్రోతలను ఆకట్టుకున్నారు. సుష్మను ప్రతిభను అభినందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీవాణి వేదికగా స్థానిక యువ కళాకారుల ప్రతిభను ప్రోత్సహిస్తూ ఆధ్యాత్మిక-సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అమెరికా డెట్రాయిట్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త భరత్ రెడ్డి సుష్మను అభినందిస్తూ జ్ఞాపికను బహుకరించి సత్కరించారు. పాలేటి హేమ లక్ష్మి నుంచి మొదట శిక్షణ పొందిన శ్రీమతి సుష్మ తరువాత డిఎస్‌ఝాన్సీ మార్గదర్శకత్వంలో సూళ్లూరుపేటలోని ఎంజిఆర్ సంగీత పాఠశాలలో కొనసాగించారు. ఈ కార్యక్ర మానికి శ్రీసిటీ పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు హాజరై, సంగీతానుభూతితో పాటు స్వామివారి కృపకు పాత్రులైనారు. భక్తులకు తీర్థప్రసాదం, అన్నప్రసాదం పంపిణీ చేశారు. శ్రీసిటీ పిఆర్ఓ బాలాజీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.